ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.14-06-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత జరిపిన ఆపరేషన్ సిందూర్, భారత వైమానిక దళ అసమాన పరాక్రమానికి నిదర్శనమని ఎయిర్ చీఫ్ మార్షల్ A.P. సింగ్ అన్నారు.
2. అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 274కు చేరినట్లు అధికారులు వెల్లడించారు.
3. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ గద్దర్ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవం ఈ సాయంత్రం హైదరాబాద్ లో జరుగుతుంది.
4. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని స్థానిక న్యాయస్థానాల ప్రాంగణాల్లో ఈ రోజు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారు.

--------------------

**IAF- Pared**

పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత జరిపిన ఆపరేషన్ సిందూర్, భారత వైమానిక దళ అసమాన పరాక్రమానికి నిదర్శనమని భారత వైమానిక దళ చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ A.P. సింగ్ అన్నారు. శత్రువుపై నిర్ణయాత్మకంగా, ఖచ్చితత్వంతో వేగంగా దెబ్బ తీయగల మన వైమానిక దళ సామర్థ్యాన్ని ఆపరేషన్ సిందూర్ నిరూపించిందని అన్నారు. హైదరాబాద్ సమీపంలోని దుండిగల్, ఎయిర్ ఫోర్స్ అకాడమీలో జరిగిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ నుద్దేశించి ఆయన ఈ ఉదయం ప్రసంగించారు.

***(SOUNDBYTE- AP సింగ్)***

దేశ సేవలో అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని ఈ సందర్భంగా కొత్తగా కమిషన్ అయిన అధికారులకు AP సింగ్ పిలుపునిచ్చారు. భారత వైమానిక దళ సంప్రదాయాలను కొనసాగిస్తూ, ఆధునిక యుద్ధ సాంకేతికతలపై అవగాహన పెంచుకోవాలన్నారు. భారత వైమానిక దళం వివిధ విభాగాల్లో భర్తీ అవుతున్న ఫ్లైట్ క్యాడెట్‌ల ప్రీ-కమిషనింగ్ శిక్షణను పూర్తి చేసుకున్నా 254 మంది ఈ సందర్భంగా పాసింగ్ అవుట్ పెరేడ్ లో పాల్గొన్నారు. ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ఈ కవాతును సమీక్షించి, గౌరవవందనం స్వీకరించారు. శిక్షణ ముగించుకున్న ఫ్లైట్ కేడేట్లకు వింగ్స్, 'ప్రెసిడెంట్స్ కమిషన్'ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన వైమానిక విన్యాసాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నట్లు మా ప్రతినిధి తెలియజేశారు.

**MSL**

--------------------------------

**PLANE CRASH**

అహ్మదాబాద్‌లో విమానం ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 274కు చేరినట్లు అధికారులు వెల్లడించారు. వీరిలో 242 మంది విమాన ప్రయాణికులు, సిబ్బంది కాగా... నివాస సముదాయంలో మెడికల్ కాలేజీకి చెందిన 33 మంది, ప్రజలు కొంతమంది మరణించినట్లు తెలిపారు. మరో 31 మంది చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు మృతదేహాలను గుర్తించేందుకు 219 మంది మృతుల బంధువుల నుండి రక్తనమూనాలను సేకరించి DNA పరీక్షకు పంపించారు.

**NSD**

---------------------

**Multi-Disciplinary Committee**

కాగా ఈ ప్రమాదానికి దారితీసిన కారణాల పరిశీలనకు ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నిర్దేశకాలు ఆకస్మిక ప్రమాదాల నివారణకు చేసిన మార్గదర్శకాలను ఈ కమిటీ పరిశీలిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.

**NSD**

----------------------

**GADDAR AWARDS**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ గద్దర్ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవం ఈ సాయంత్రం హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో జరుగనుంది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్-TGFDC ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వం నుంచి తెలుగు సినిమా పురస్కార కార్యక్రమం జరగకపోవడంతో... 2014 నుంచి 2023 వరకూ ఉత్తమ చిత్రాలకు పురస్కారాలు ప్రకటించగా.. 2024 సంవత్సరానికి అన్ని విభాగాలకూ గద్దర్ చలనచిత్ర పురస్కారాలను అందజేయనున్నారు.

**PN**

----------------------

**SIT**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టెలిఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర ఇంటలిజెన్స్ మాజీ ప్రధాన అధికారి ప్రభాకర్ రావు ఈ రోజు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. 2023 నవంబర్‌లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రతిపక్ష నాయకుల ఫోన్లు ట్యాప్ చేశారని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు కాగా, ప్రత్యేక దర్యాప్తు బృందానికి ఈ కేసు విచారణను అప్పగించిన విషయం తెలిసిందే.

**Desk**

--------------------------

**AGRI GOLD**

అగ్రిగోల్డ్ గ్రూప్ సంస్థలకు చెందిన 1,000 కోట్ల రూపాయిల విలువైన స్థిర, చరాస్తులను బాధితులకు అప్పగించేందుకు.... ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ గత నెలలో దాఖలు చేసిన ఆస్తి జప్తు దరఖాస్తుకు హైదరాబాద్ స్పెషల్ PMLA కోర్టు ఆమోదం తెలిపింది. జప్తు చేసిన ఆస్తుల్లో వ్యవసాయ భూమి, నివాస, వాణిజ్య సముదాయాలు సహా మొత్తం 397 స్థిరాస్తులను బాధితులకు తిరిగి ఇచ్చేందుకు అనుమతి ఇచ్చింది. ఈ ఆస్తులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఉన్నాయి.

**DESK**

-------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------

**వరంగల్**

ఎల్లుండి వరంగల్ జిల్లాలో ప్రారంభించనున్న 21 రైతు నేస్తం కేంద్రాల్లో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు చేయాలని కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడతారని, దీనిని అన్ని రైతునేస్తం కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేయాలని అధికారులకు సూచించారు.

**పీటీసీ, వరంగల్**

--------------------------------

**BLOOD DONATION DAY**

ఆసిఫాబాద్ జిల్లా ఆస్పత్రిలో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తరచుగా రక్తం అందిస్తున్న యువతను బ్లడ్ బ్యాంక్ అధికారులు సన్మానించారు. రక్తం ఇవ్వడం వల్ల ఎటువంటి హాని జరగదని, ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలని వారు సూచించారు. **నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రిలో రక్త దానం చేసిన వారికి అధికారులు ప్రశంస పత్రాలు అందజేశారు.**

**ఆసిఫాబాద్, జిల్లా పిటిసి**

-------------------------

**SCHEDULED BYTE YOGA DAY**

సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సాధన ఎంతో ఉపయోగపడుతుందని వనపర్తి జిల్లా సీనియర్ యోగా శిక్షకులు అయ్యిందాల ఓంకార్ అన్నారు. గత 15 సంవత్సరాల నుండి అనేక మందికి యోగా శిక్షణ అందిస్తున్న ఆయన మా ఆకాశవాణి ప్రతినిధి శాంతి సుజీత్ తో మాట్లాడుతూ...

**(Byte)**

**PTC, VANAPARTHI**

-----------------------------

## LOK ADALAT

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని స్థానిక న్యాయస్థానాల ప్రాంగణాల్లో ఈ రోజు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారు. రాజీపడదగిన అన్ని సివిల్, క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్, మోటారు ప్రమాదాలు, వివాహ సంబంధిత, బ్యాంక్ కేసులను కక్షిదారులు పరిష్కరించుకుంటున్నారు.

లోక్ ఆధాలాత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. జిల్లా కోర్టు భవనంలో లోక్ అదాలాత్ ను ఈ ఉదయం ప్రారంభించారు. ఖమ్మం కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించి, మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా 13 బెంచ్ లు ఏర్పాటు చేయగా, దూర ప్రాంతాల నుంచి వచ్చే కక్షిదారులకు భోజన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాజీ మార్గంమే రాజమార్గమని వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.అర్.సునీత అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో ఆమె జాతీయ లోక్ అదాలత్ ని ప్రారంభించారు.

లోక్ అదాలత్ లో సమస్యలు పరిస్కారం కోసం బాధితుల నుండి భారీగా స్పందన రావడం సంతోషంగా ఉంది అని కరీంనగర్ జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సెల్ సెక్రటరీ కె. వెంకటేష్ తెలిపారు.నల్లగొండ జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో న్యాయమూర్తులతో లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేసినట్లు ఆ జిల్లా ప్రధాన న్యాయమూర్తి యం. నాగరాజు చెప్పారు. వరంగల్, ఆసిఫాబాద్, సిరిసిల్లా జిల్లాల్లో కూడా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారు.

**PTC, Mahabubabad , Kammam, Wanaparthy, Nalgonda, karimnagar, asifabad, siricilla, Warangal, Desk**

--------------------

**BADIBATA BYTE**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'అమ్మ మాట అంగన్వాడి బాట' కార్యక్రమం మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా అమలవుతోందని సిడిపిఓ శిరీష అన్నారు. ఈ సందర్భంగా ఆమె మా ఆకాశవాణి ప్రతినిధి సోమ పురుషోత్తంతో మాట్లాడుతూ....

**(BYTE)**

**PTC, MAHABUBABAD**

------------------------

**WEATHER:**

రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ఇప్పటివరకు సాధారణ స్థాయిలోనే ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియచేసింది. ఈ రోజు, రేపు రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఉమ్మడి నిజమాబాద్, మహబుబ్ నగర్, ఆదిలాబాద్ జిల్లాలకు ఎల్లో ఎలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నిన్న రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసినట్టు వాతావరణ శాఖ పేర్కొంది.

**PN**

-------------------------

**PALLA RAJESWAR REDDY**

ఈనెల 11న ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో బాత్రూంలో కాలు జారి, గాయపడి హైదరాబాద్ లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని బీఆర్ఎస్ కార్యకర్తలు నియోజకవర్గంలో ప్రార్థనలు చేస్తున్నారు. ఇప్పటికే పల్లా రాజేశ్వర్ రెడ్డిని బీఆర్ఎస్ అధ్యక్షుడు కే. చంద్రశేఖర్

రావు, ఆ పార్టీ కార్యానిర్వహక అధ్యక్షుడు తారక రామారావు, మాజీ మంత్రులు పరమర్శించారు.

**PTC, జనగాం**

--------------------------

**CPGET-2025**

రాష్ట్రంలో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే CPGET-2025 నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 18 నుంచి జూలై 17 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆగస్టు మొదటి వారంలో పరీక్ష నిర్వహిస్తారని, రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాల పరిధిలో 46 వేల 742 సీట్లు ఉన్నాయని అధికారులు తెలిపారు.

**PN**

--------------------------

**BC STUDY CIRCLE**

వచ్చే ఏడాది సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు... ఉచిత కోచింగ్ కోసం వచ్చే నెల 8వ తేది లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి చెప్పారు. వివరాలకు www.tgbcstudycircle.cgg.gov.in వెబ్ సైట్ ని సందర్శించాలని సూచించారు.

**Desk**

---------------------

**KAVITHA**

సామాజిక తెలంగాణ సాధనకు విద్యార్థులు కదిలిరావాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత అన్నారు. పలువురు విద్యార్థులకు హైదరాబాద్ లోని ఆమె కార్యాలయంలో కండువా కప్పి తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానించించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు ముందుండి కొట్లాడారని, అదే స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధన ఉద్యమంలో విద్యార్థులు ముందు ఉండాలన్నారు.

**PN**

-----------------------